# బ్రతుక నేర్చిన....!!

రచన:
శ్రీ అడపా రామకృష్ణ శ్రీ.

ఆరోజు ప్రయాణం, వాల్తేరు రైల్వేస్టేషను జనంతో కిక్కిరిసి వున్నారు. బండిలో ఎక్కేవాళ్ళు దిగేవాళ్ళు అంతా హడావుడిగా వుంది. ఒకరితో నొకరు సంభాషించుకుంటున్నారు. కొందరు తెగ నవ్వేస్తున్నారు. మరికొందరు ప్రయాణ సందడిలో నున్నారు.

నేను చిన్న హేండ్ బేగ్ పట్టుకొని, చేతులు జేబులోనికి పోనిచ్చి ముఖంలో ఒక ప్రక్క గాంభీర్యము రెండవ ప్రక్క అమాయకంతో అందాన్ని ప్రదర్శిస్తూ, స్టైలుగా బూట్ల చప్పుడుతో టక్ టక్ మని శబ్దంతో నడుస్తూ ఫస్టుక్లాసు కంపార్టుమెంటు తలుపు తీసుకొని లోన ప్రవేశించాను. ఆ కంపార్టుమెంటులో ఒకాయన సిగరెట్ కాలుస్తూ గుప్ గుప్ న పొగ వదుల్తూ ఏదో పుస్తకమునందు నిమగ్నుడై యున్నాడు. అతనెదురుగా నున్న సీటులో నేనూ ఆశీనుడయ్యాను. కొంతసేపటివరకు మా ఇద్దరిలో ఏమాత్రమూ చలనం కలుగలేదు. నిశ్శబ్దం పూర్తిగా ఆవరించింది. రైలు బండి కూతతో మా ఇద్దరి కనుబొమ్మలు లేచి ముందుగా ఒకరి నొకర్ని పలుకరించుకొన్నాయి.

ఏమండీ! ఎక్కడికి ప్రయాణం? అని ప్రశ్నించాడు ఆ పుస్తక ప్రియుడు.

ఏదో లెండి చాలా ప్రయాణాలున్నాయి. గమ్యస్థానాలున్నాయి. ఆ గమ్యానికి నాకు సంబంధము లేదు, అని జవాబు నగాని కున్నట్లు ముక్తసరిగా చెప్పి విరమించాను.

ఆ మాటల సందర్భంలో మరో రైలు పెద్ద శబ్దంతో ప్రక్కనుండి దూసుకు పోయింది. కొంతసేపటిలో విజయనగరం స్టేషను ప్రవేశించింది. నాకు నిద్దరపట్టలేదు. కాని చేరిగిలా పడి కళ్ళు బలవంతంగా మూసుకుంటున్నాను. అంతట్లో ఎవరో మా పెట్టెలోనికే వస్తున్నట్లు శబ్దం వినిపించింది. శరవేగంతో ఒకడొచ్చి పుస్తకప్రియుని ఎదుట నిలబడి ఏదో చెవిలో రహస్యం ఊదుతున్నాడు. ఆ వచ్చినవాడు ఒక బ్రోకర్ లా నాకంటికి కనబడ్డాడు. నల్లటి బనీయను, కౌబాయ్ ప్యాంటు, నల్లటి గుడ్డ తలపాగా చుట్టాడు. అంతే! ఏదో పర్సు అందిస్తున్నాడు. నాకు మాత్రం కొంచెం అనుమానం వేసింది. బండి నడుస్తుంది. వెంటనే ఆ బ్రోకరు మరో పెట్టెలోకి మారాడు, నాకంటిచూపు పుస్తకప్రియునిపై సారించి దొంగచూపులు చూస్తున్నాను. ఆ పుస్తకప్రియుడు గబగబా పర్సునివిప్పి అందులోనున్న ఎవరిదో ఫోటోమాత్రం తీసి ఒక్కసారిచూచి కిటికిలో నుండి బైటపడేశాడు. ఇది చూచిన తరువాత నా అనుమానం హెచ్చిపోయింది. యిదేదో దొంగ పర్సులా వుంది. డబ్బునుంచుకొని లోనున్న ఫోటోను పారేశాడు. ఆ పర్సుగలవాడు ఏ పాపం చేసుకున్నాడో నిష్కారణంగా పోగొట్టుకున్నాడు. అని ఏవేవో ఆలోచనలతో బుఱ్ఱవేడెక్కి పోయింది. కళ్లుమూతలు పడ్డాయి. ఘాఢనిద్రలో ఏవేవో వింతైన కలలుకన్నాను. ఆ కలలో నా పర్సు ఎవడో కొట్టేస్తున్నట్లనిపించింది. అంతే భయంతో నిద్రనుండి తెలివొచ్చింది, కంపార్టుమెంటులో

ఫ్యాను దగ్గరగా నున్న అరపై ఒకప్రక్కకు ఒరిగి ఒక చేతిని తలకు ఆని రెండవ చేతితో పత్రికను పట్టుకొని చదువుతున్నాడు. నేను మెల్లగా లేచి నాదగ్గరనున్న రెండువేల రూపాయల చెక్కుతో నిండిన పర్సుని పుస్తక ప్రియుని బెడ్డింగు ఒక చివరపెట్టి ఏమీ తెలియనట్లు తిరిగి కుర్చీలో కూలబడ్డాను.

కాళరాత్రి గతిస్తుంది. ఆ రాత్రి కంపార్టుమెంటులోనికి ఎవడో వచ్చాడు. ఎడమ చేతితో నాజేబులన్నీ తనిఖీ చేశాడు. ఒక నయాపైసా దొరికింది గాబోలు జేబులో వేసుకున్నాడు. వెంటనే నాలుగడుగులు వెనక్కు వేసి పుస్తకప్రియునితో ఏదో చెవిలో గుసగుసలాడి వెళ్ళిపోయాడు.

అంతే నా హృదయం చెలరేగింది.

అనుమానం కల నిజమైనాయి. మిగిలియున్న ఘడియలు గడిచిపోయినాయి. రైలు విజయగర్వంతో భువనేశ్వరం స్టేషనులో ప్రవేశించింది. నేను అతిజాగ్రత్తగా నిశ్శబ్దాన్ని వెంటపెట్టుకొని పుస్తకప్రియుని బెడ్డింగులో నున్న నా పర్సుని తీసుకొని జేబులోనికి పోనిచ్చి మెల్లగా కంపార్టుమెంటులో నుండి దిగాను. పుస్తకప్రియుడు కనురెప్పవేయక తదేక దీక్షతో చూస్తున్నాడు నావైపు, వెంటనే నేను కిటికీ దగ్గరకువెళ్ళి పుస్తకప్రియునితో...ఏమండీ, ధనప్రియగారు. ఇలాంటి దగాపన్లుచేసి అందరిలో గౌరవమైన బిరుదు సంపాదించుకుంటే ఏమిలాభమండి. బ్రతుకనేర్చిన వారి గతియింతేలెండి. అని అక్కడున్న రైల్వేపోలీసును పిలిపించి అరెస్టు చేయించి జెయిలులోనికి సాగనంపాను.

నా ప్రయాణంలో ఈ వింత సంఘటన నా స్మృతిపథంలో చిరస్థాయిగా నిలిచి పోయింది.

మీ వ్యవసాయాభివృద్ధికి...!

SRI LAKSHMI FOUNDRY.
PATEL ROAD .... COIMBATORE.




శ్రీలక్ష్మీ ఫౌండ్రి
పటేల్‌రోడ్... ...కోయంబత్తూరు

Manufacturing 3/4 H.P. — 3 Phase Motors 960. 1450 & 2890 R.P.M. 2 H,P. to 20 H.P.. —2 Phase Monoblock Sets. 1/2 H.P. to 2 H.P. — Single Phase Motors.
Dealers:—M/s. SIVARAJ ELECTRICALS, No. 53, Linghi Chetty Steet, Madras-1
Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s Vijai, Agencies Giriraj Lane, Bank Steet, Hyderabad-1
Agents for Cuddappah, Dt ;—
M/S. V.S. REDDY & Co.,
4/189, Dr. Ayyaswami Pillai St,,
CUDDAPPH (A.P.)

## తమాషాలు

టీచరు:-ఒక విద్యార్థితో! అబ్బీ! 'గోడౌన్' అంటే అర్థమేమిటి?-అన్నాడు.

విద్యార్థి:- 'గో' అంటే పొమ్ము. 'డౌన్' అంటే క్రింద 'క్రిందికి పొమ్ము సార్!

—శ్రీ వేణ్, భీమిలి.

* * *

మాష్టారు:- ఒరే! మీకందరికీ రేపు నోటి పరీక్ష చేస్తాను!!

విద్యార్థి:-మాష్టారండీ మీరు డాక్టరు వృత్తి కూడ చేస్తున్నారేమిటండీ?

—శ్రీ అడపా రామకృష్ణ, విశాఖపట్నం.